దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం

● ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. 2009 నవంబరు 29న కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్వీకారం చుట్టారని గుర్తు చేశారు. దీక్షా దివస్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న మేడ్చల్ డీఈఓ విజయకుమారి

విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలి

● మేడ్చల్ డీఈఓ విజయకుమారి

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహ పూర్వకంగా మెలగాలని మేడ్చల్ మల్కాజిగిరి డీఈవో విజయకుమారి సూచించారు. బుధవారం కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల మేడ్చల్ జిల్లాకు ఎన్నికైన 27మంది పూర్వ ప్రాథమిక పాఠశాల శిక్షకుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి డీఈవో హాజరై పలు సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులకు అవసరమైన బోధన, క్రీడా సామగ్రి అందజేస్తామన్నారు. అనంతరం ఏఎంవో రవీందర్‌రాజు మాట్లాడుతూ, ఐదు రోజుల శిక్షణలో బాల్య విద్య, సూత్రాలు, క్రియాత్మక బోధన, ఆటలు, పాటల ఆధారంగా సరళమైన పద్ధతులను వివరించారు. రాష్ట్ర, జిల్లా రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఏ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు, అధికారులు

ఆర్టీఏ కార్యాలయానికి స్థలం కేటాయింపు

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్‌టీఏ కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఎంవీఐ శ్రీనుబాబు, ఇతర అధికారులు బుధవారం పరిశీలించారు. కొత్త స్థలంలో త్వరలో ఆర్‌టీఏ కార్యాలయాన్ని నిర్మించి, కార్యకలాపాలు కొనసాగిస్తామని కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: మాజీ కార్పొరేటర్



కైతలాపూర్‌లో పర్యటిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కైతలాపూర్ శ్రీరామ్‌కాలనీలోని సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ బాబురావు అన్నారు. బుధవారం ఆయన కాలనీలో పర్యటించారు. శ్రీరామ్‌కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బాలాంజనేయులు, రాజశేఖర్, దేవేందర్ తదితరులు కాలనీ సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను ఆయన పరిశీలించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని చెప్పారు.



రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న అమరజ్యోతి అసోసియేషన్ ప్రతినిధులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కూకట్‌పల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిన చారిత్రాత్మక రోజును భారత సంవిధాన్ దినోత్సవ్‌గా జరుపుకుంటామని మూసాపేట అంబేడ్కర్‌నగర్ అమరజ్యోతి అసోసియేషన్ ప్రతినిధి పాతపల్లి శివశంకర్ అన్నారు. బుధవారం మూసాపేటలోని గూడ్స్‌షెడ్‌రోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులని గుర్తు చేశారు. కార్యక్రమంలో సురేశ్, నర్సింగ్, శ్రీశైలం, గోపాల్, హనుమంతు, జానకి, రవి తదితరులు పాల్గొన్నారు.



నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న బండి రమేష్

నవీన్‌యాదవ్ ప్రమాణస్వీకారానికి రమేష్ హాజరు

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్‌యాదవ్ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం శాసనసభలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నవీన్‌కు సూచించారు.

జిల్లా ఆస్పత్రిలో ఎన్‌సీడీ విభాగం ప్రారంభం

గచ్చిబౌలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో ఎన్‌సీడీ విభాగాన్ని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారని, కొత్తగా మరికొన్ని వ్యాధులకు (సంక్రమిత) చికిత్స అందుబాటులోకి వచ్చిందన్నారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి, బీపీ, కొలెస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులకు ఈ కేంద్రంలో చికిత్స, స్కానింగ్ చేస్తామని, అవసరమైతే పెద్ద ఆస్పత్రులకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ చంద్రకృష్ణ, కొండాపూర్ డీసీహెచ్ డా.అనురాగినిరెడ్డి, ఎన్‌సీడీ కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాకేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో తంటాలు..!

● అయ్యప్ప సొసైటీ, పర్వత్‌నగర్‌లో భారీగా ట్రాఫిక్ జామ్
● ఇబ్బందుల్లో వాహనదారులు
● పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు, అధికారులు





అయ్యప్ప సొసైటీ, రెనాల్ట్ కూడలి వద్ద నిలిచిన వాహనాలు

అల్లాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్న పర్వత్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యలు వాహనదారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ముఖ్యంగా అయ్యప్ప జంక్షన్‌లో వాహనదారులు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో అయితే వాహనదారుల బాధలు వర్ణనాతీతం. చలాన్లపై దృష్టి సారించిన పోలీసులు.. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

స్థానికులకు తప్పని ట్రాఫిక్ కష్టాలు..

మూడేళ్ల క్రితం కేపీహెచ్‌బీ 15వ ఫేజ్ నుంచి అయ్యప్ప సొసైటీ వరకు ఖైతలాపూర్‌లో రైల్వే ట్రాకు మీదుగా ఆర్వోబీను ప్రారంభించారు. దీంతో కూకట్‌పల్లి, వివేక్‌నగర్, సంగీత్‌నగర్, ప్రశాంత్‌నగర్, బాలానగర్ నుంచి హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్, మాదాపూర్ వైపు వెళ్లే వాహనాల సంఖ్య రెండేళ్లలో భారీగా పెరిగింది. దాని పర్యావసనంగా ఖైతలాపూర్ ఫ్లై-ఓవర్ నుంచి మాదాపూర్‌కు వచ్చే దారి, మరోవైపు ఎన్‌ఐఏ భవనం నుంచి పర్వత్‌నగర్ వచ్చే దారిలో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో అయితే వాహనదారుల కష్టాలు అంతాఇంతాకావు. పీక్ అవర్స్‌లో రెనాల్ట్ కూడలి దాటాలంటే ఒక్కోసారి 6 నుంచి 8 నిమిషాలు పడుతోందని వాహనదారులు వాపోతున్నారు, పర్వత్‌నగర్ నుంచి అయ్యప్ప సొసైటీకి వెళ్లే దారిలో చాలా సమయం వృథా అవుతోందని వాహనదారులు చెబుతున్నారు. దీంతో తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నామని విద్యార్థులు, ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేయాల్సిన పోలీసులు చలాన్లపైనే దృష్టి సారిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ఐటీ ఉద్యోగులు కోరుతున్నారు.

బ్యాంక్ కాలనీలోని రోడ్డును అందుబాటులోకి తేవాలి



నిత్యం అయ్యప్ప సొసైటీ రోడ్డులో ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్నాం. గత ప్రభుత్వ హయాంలో బ్యాంక్ కాలనీ రోడ్డు నుంచి నేరుగా రెనాల్ట్ క్రాస్ రోడ్డు వద్ద కలిసేలా ఒక ప్రతిపాదన చేశారు. కొందరు కోర్టులో కేసు వేయడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు. దానిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బ్యాంకు కాలనీలోని రోడ్డును అందుబాటులోకి తేవాలి.

- బ్రహ్మ, పర్వత్‌నగర్

సమయం వృథా అవుతుంది



రోజూ నేను అయ్యప్ప సొసైటీ వద్ద నుంచే వెళ్తుంటారు. నా ప్రయాణం మొత్తంలో ఈ అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్దే ఎక్కువ సమయం వృథా అవుతుంది. ఈ ఒక్క సిగ్నల్ దాటాలంటే కనీసం 8 నిమిషాల పైనే పడుతుంది. సర్కారు వారు ఏదైనా మార్గం అన్వేషించి నాలాగా ఇబ్బంది పడేవారందరికి ఊరట కలిగించాలి.

- ఇంతియాజ్ బిన్ సలాహ్, క్యాబ్ నిర్వాహకుడు

రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి

● బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ నర్సింహారావు

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతీ పౌరుడు కొనసాగించాలని బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ నర్సింహారావు సూచించారు. బాలానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌హెచ్‌ఓ ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత రాజ్యంగం బలమైన పునాది వేసిందని ఆయన అన్నారు. అనంతరం సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందన్నారు. మొబైల్స్‌లో వచ్చే ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయకూడదని, ఓటీపీని ఎవరికి చెప్పకూడదని సూచించారు. మత్తుపదార్థాలకు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా చదివి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం అరుణజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తున్న బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ నర్సింహారావు

సమస్యల రహిత కాలనీలే లక్ష్యం

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీ నుంచి భీమునికుంట చెరువు ఔట్‌లెట్ బ్లాక్ అయిందని కాలనీ వాసులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. తక్షణమే పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, ఇరిగేషన్ అధికారి నరేందర్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్ అడిషనల్ డీజీఎం శివ, సూపర్‌వైజర్ నరేంద్ర, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

క్రీడల్లోనూ రాణించాలి: ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. బుధవారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో శేరిలింగంపల్లి మండలం బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ, మండల విద్యాధికారి వెంకటయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తాయన్నారు. గురువుల శిక్షణలో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి సేవలందించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి స్పోర్ట్స్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

విద్యుత్ వైర్లను వెంటనే మారుస్తాం

● కార్పొరేటర్ నర్సింహ యాదవ్



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బస్తీల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ స్థానికులకు హామీనిచ్చారు. ఓల్డుబోయినపల్లిలోని దుబాయ్‌గేట్ వైష్ణవి మాత ఎదురుగా ఉన్న బస్తీల్లో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయని స్థానికులు కార్పొరేటర్ సమాచారం అందించారు. స్పందించిన ఆయన బుధవారం కాలనీలో పర్యటించారు. అనంతరం విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను తొలగించాలని అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం ఓల్డుబోయినపల్లిలోని ప్రసన్న బాలాంజనేయ దేవస్థానంలో జరిగిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, దామోదర్ వర్మ, పవన్‌స్వామి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ గీత, ఆలయ ధర్మకర్త నారాయణరావు, జీవీఎస్ రావు, రామారావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

జేఎన్‌టీయూలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీస్

● ప్రారంభించిన వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్డయిన నాన్-టీచింగ్ ఉద్యోగుల అసోసియేషన్‌కు క్యాంపస్‌లో కార్యాలయం ఏర్పాటు చేశారు. దీన్ని బుధవారం వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ, రిటైర్డు ఉద్యోగుల(పెన్షనర్ల) సంక్షేమానికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు వర్సిటీ యాజమాన్యం సంసిద్ధంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, రిటైర్డ్ ఉద్యోగులు రామశేఖర్, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, మూర్తి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలి

● రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, అనుభవిస్తూ బాధ్యతలను పాటిస్తూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు సూచించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నేరేడ్‌మెట్ కమిషనరేట్‌లో 'సంవిధాన్ దివస్'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రాజ్యాంగ ప్రవేశిక చదివి వినిపించడంతో పాటు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌బీ డీసీపీ నరసింహారెడ్డి, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ శివకుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పైవంతెన నిర్మాణమెప్పుడో?

● లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య
● కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించినా ప్రారంభం కాని పనులు
● ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు



లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిపోయిన వాహనాలు

చందానగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే పైవంతెన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ప్రతిపాదించిన డీపీఆర్‌కు కేంద్ర ప్రభుత్వ ఆమోదం సైతం లభించింది. దీంతో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అంతా భావించారు. అయితే గుల్‌మొహర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ అంశం తెరపైకి రావడంతో అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మాత్రం పైవంతెన నిర్మించేందుకు జీహెచ్‌ఎంసీ రైల్వే శాఖకు ఇప్పటికే నిధులను సైతం చెల్లించింది. టెండర్ ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమయ్యే సమయంలో రోడ్డు విస్తరణ అంశం కారణంగా జాప్యం జరుగుతోంది. రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే రైల్వే వంతెన పనులు సైతం ప్రారంభం కానున్నాయి. పోచమ్మ దేవాలయం, గుల్‌మొహర్ జంక్షన్ వరకు ఇప్పటికే 120 అడుగుల విస్తరణ కోసం సర్వే చేశారు. ఇండ్లకు మార్కింగ్ కూడా వేశారు. 120 ఇళ్ల రోడ్డులోకి వస్తున్నాయంటూ యజమానులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇప్పటికే నోటీసులు అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చించారు. ఈ క్రమంలో అనుమతులు ఎప్పుడు వస్తాయి, పనులు పూర్తయ్యి ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరతాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

నిత్యం ఇబ్బందులే..

లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. ఉదయం, సాయంత్రం వేళల్లో 50 అడుగులు దాటేందుకు సుమారు 30 నిమిషాల సమయం పడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కార్యాలయాలకు సమయానికి వెళ్లలేకపోతున్నామని, విద్యార్థులు పాఠశాలలకు ఆలస్యంగా వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

అత్యాచారం కేసులో 25 ఏళ్ల జైలు

బర్కత్‌పుర: చిన్నారిపై అత్యాచారానికి ఒడిగట్టిన ప్రభుత్వ ఉద్యోగికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. కాచిగూడ పీఎస్ సీఐ జ్యోత్స్న తెలిపిన వివరాల ప్రకారం.. భర్త చనిపోవడంతో బాధిత చిన్నారి తల్లి కాచిగూడలోని ఆమె బంధువు మహేందర్‌కౌర్ ఇంట్లో కొన్ని రోజులు ఉండి బయట పనిచేస్తుండేది. ఒకరోజు బాలికకు రక్తస్రావం కావడంతో అనుమానం వచ్చిన తల్లి ఆస్పత్రికి తీసుకెళ్లగా, పరీక్షించిన వైద్యులు లైంగిక దాడి జరిగినట్లు తెలిపారు. వెంటనే ఆమె కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి ఇంటి యజమాని.. ప్రభుత్వ ఉద్యోగి సర్దార్ త్రిలోక్‌సింగ్ (50) ఈ దారుణానికి ఒడిగట్టినట్లు గుర్తించి అతనిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఈ కేసు తుది తీర్పు వెలువడింది. నాంపల్లి 12వ అదనపు సెషన్స్ జడ్జి నిందితుడు త్రిలోక్‌సింగ్‌కు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10 వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో ఆరు నెలలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం కానిస్టేబుల్ శ్రీనివాస్, సూరజ్‌లను ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బాలస్వామి అభినందించారు.



ఎన్‌సీడీని ప్రారంభించి రోగికి పరీక్షలు చేస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి

జిల్లా ఆస్పత్రిలో ఎన్‌సీడీ విభాగం ప్రారంభం

గచ్చిబౌలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో ఎన్‌సీడీ విభాగాన్ని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారని, కొత్తగా మరికొన్ని వ్యాధులకు (సంక్రమిత) చికిత్స అందుబాటులోకి వచ్చిందన్నారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి, బీపీ, కొలెస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులకు ఈ కేంద్రంలో చికిత్స, స్కానింగ్ చేస్తామని, అవసరమైతే పెద్ద ఆస్పత్రులకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ చంద్రకృష్ణ, కొండాపూర్ డీసీహెచ్ డాక్టర్ అనురాగినిరెడ్డి, ఎన్‌సీడీ కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న బండి రమేష్

నవీన్‌యాదవ్ ప్రమాణస్వీకారానికి హాజరైన బండి రమేష్

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్‌యాదవ్ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం శాసనసభలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నవీన్‌కు సూచించారు.



నూతనంగా కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు, అధికారులు

ఆర్‌టీఏ కార్యాలయానికి స్థలం కేటాయింపు

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్‌టీఏ ఆఫీసుకు స్థలం కేటాయిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-4లో నడుస్తున్న ఆర్‌టీఏ కార్యాలయాన్ని హెచ్ఎండీఏకు చెందిన కూకట్‌పల్లి సర్వే నంబర్ 155/పిలో 25గుంటల స్థలాన్ని కేటాయించారు. ఫేజ్-4 రోడ్డులో స్థలం తక్కువగా ఉండటం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతోంది. ఈ క్రమంలో ఆర్‌టీఏ అధికారులు పలుమార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా తాత్కాలికంగా అధికారులు స్పందించి స్థలం కేటాయించారు. కొత్త స్థలంలో త్వరలో ఆర్‌టీఏ కార్యకలాపాలు కొనసాగిస్తామని కూకట్‌పల్లి ఎవీఐ శ్రీనుబాబు పేర్కొన్నారు.

చిన్నారిపై ప్రభుత్వ ఉద్యోగి అత్యాచారం.. 25 ఏళ్ల జైలు

బర్కత్‌పుర, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అభం శుభం తెలియని రెండేళ్ల చిన్నారిపై అత్యాచారానికి ఒడిగట్టిన ప్రభుత్వ ఉద్యోగికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. కాచిగూడ పీఎస్ సీఐ జ్యోత్స్న వివరాల ప్రకారం.. భర్త చనిపోవడంతో బాధిత చిన్నారి తల్లి కాచిగూడలోని ఆమె బంధువు మహేందర్‌కౌర్ ఇంట్లో ఉంటూ బయట పనిచేస్తుండేది. అయితే 2024 మేలో చిన్న వివాదం కారణంగా ఆమె అద్దె ఇంట్లోకి మారింది. రెండేళ్ల కుమార్తెను బంధువుల ఇంట్లో వదిలి పనికి వెళ్లేది. ఒక రోజు బాలికకు రక్తస్రావం కావడంతో అనుమానం వచ్చిన తల్లి ఆస్పత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షించి లైంగిక దాడి జరిగినట్లు తెలిపారు. పాపను బంధువుల ఇంట్లో వదిలి వెళ్లినప్పుడే ఈ ఘటన జరిగిందని పాప తల్లి అప్పుడు కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి ఇంటి యజమాని, ప్రభుత్వ ఉద్యోగి అయిన సర్దార్ త్రిలోక్‌సింగ్ (50) ఈ దారుణానికి ఒడిగట్టినట్లు గుర్తించి అతనిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఈ కేసు తుది తీర్పు వెలువడింది. నాంపల్లి 12వ అదనపు సెషన్స్ జడ్జి నిందితుడు త్రిలోక్‌సింగ్‌కు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో ఆరు నెలలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన కానిస్టేబుల్ శ్రీనివాస్, సూరజ్‌లను ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బాలస్వామి అభినందించారు.



దుర్గం చెరువులో బోటింగ్ శిక్షణలో బెటాలియన్ సిబ్బంది

ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

● కమాండెంట్ రామకృష్ణ

గచ్చిబౌలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్ స్టేట్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్(ఎస్‌డీఆర్‌ఎఫ్) బృందం ఎలాంటి విపత్తు పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని కమాండెంట్ రామకృష్ణ పేర్కొన్నారు. విపత్తు సమయంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు సిబ్బందికి ఆధునిక యంత్రాలు, పరిజ్ఞానంతో కూడిన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల దుర్గం చెరువులో ప్రత్యేక బోటింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో సాంకేతిక అవంతరాలు కలిగిన సందర్భంలోనూ బాధితులను రక్షించేందుకు వీలుగా బోటింగ్‌పై సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. తమ బృందం ప్రాథమిక లక్ష్యం ప్రజల భద్రత అని ఆయన వివరించారు.

పైవంతెన నిర్మాణమెప్పుడో?

● లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య
● కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించినా ప్రారంభం కాని పనులు
● గుల్‌మొహర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ ప్రతిపాదనలతో జాప్యం
● ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు



లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిపోయిన వాహనాలు

చందానగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే పైవంతెన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. జీహెచ్ఎంసీ ప్రతిపాదించిన డీపీఆర్‌కు కేంద్ర ప్రభుత్వ ఆమోదం సైతం లభించింది. దీంతో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అంతా భావించారు. అయితే గుల్‌మొహర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ అంశం తెరపైకి రావడంతో అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మాత్రం పైవంతెన నిర్మించేందుకు జీహెచ్ఎంసీ రైల్వే శాఖకు ఇప్పటికే నిధులను సైతం చెల్లించింది. టెండర్ ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమయ్యే సమయంలో రోడ్డు విస్తరణ అంశం కారణంగా జాప్యం జరుగుతోంది. రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే రైల్వే వంతెన పనులు సైతం ప్రారంభం కానున్నాయి. పోచమ్మ దేవాలయం, గుల్‌మొహర్ జంక్షన్ వరకు ఇప్పటికే 120 అడుగుల విస్తరణ కోసం సర్వే చేశారు. ఇండ్లకు మార్కింగ్ కూడా వేశారు. 120 ఇళ్లు రోడ్డులోకి వస్తున్నాయంటూ యజమానులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇప్పటికే నోటీసులు అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చించారు. ఈ క్రమంలో అనుమతులు ఎప్పుడు వస్తాయి, పనులు పూర్తయ్యి ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరతాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

నిత్యం ఇబ్బందులే..

లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. ఉదయం, సాయంత్రం వేళల్లో 50 అడుగులు దాటేందుకు సుమారు 30 నిమిషాల సమయం పడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కార్యాలయాలకు సమయానికి వెళ్లలేకపోతున్నామని, విద్యార్థులు పాఠశాలలకు ఆలస్యంగా వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.



ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

బోరబండ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, కర్షక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ ఆధ్వర్యంలో ఎస్పీఆర్ హిల్స్ రెండుబొమ్మల కూడలిలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రజాసంఘాల నాయకుడు టి.సాయిశేషగిరిరావు, సీఐటీయూ రహ్మత్ నగర్ డివిజన్ ప్రధానకార్యదర్శి దేవదాస్ మాట్లాడుతూ 29 కార్మిక రక్షణ చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఈనెల 21 నుంచి అమలు చేస్తున్న కోడ్‌లు కార్మికులకు రక్షణగా ఉంటాయని ప్రధానమంత్రి చెప్పడం పూర్తి అబద్ధమని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు దేవదాస్, జైపాల్, భాగ్యరాజ్, లాలూ యాదవ్, కేశప్ప యాదవ్, శివ యాదవ్, రాజు, మల్లేష్, లాలప్ప పాల్గొన్నారు.



రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ప్రొఫెసర్ నాగేశ్వరరావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



భెల్ టౌన్‌షిప్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సంస్థ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మికులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రాయదుర్గం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆచార్య నాగేశ్వరరావు అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి గౌలిదొడ్డిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మనూ వర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధుల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు బసవయ్య, కిషోర్, అంజి, డాక్టర్ లింగరాజు, విద్యార్థులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో..

భెల్‌కాలనీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భెల్ యాజమాన్యం, అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా ఎస్‌బీఐ నుంచి అంబేడ్కర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబా సాహెబ్ అంబేడ్కర్ పోరాటాలు చేశారని కొనియాడారు. యువత అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధికార కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణంరాజు, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ సంధ్యాకర్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ల ప్రతినిధులు, పలు విభాగాల ఉన్నతాధికారులు, ఓబీసీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు జనప్రియ వెస్ట్ సిటీకి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ ఎస్ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.



మాట్లాడుతున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

జేఎన్‌టీయూలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీస్

● ప్రారంభించిన వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్డయిన నాన్-టీచింగ్ ఉద్యోగుల అసోసియేషన్‌కు క్యాంపస్‌లో కార్యాలయం ఏర్పాటు చేశారు. దీన్ని బుధవారం వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ, రిటైర్డు ఉద్యోగుల(పెన్షనర్ల) సంక్షేమానికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు వర్సిటీ యాజమాన్యం సంసిద్ధంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, రిటైర్డ్ ఉద్యోగులు రామశేఖర్, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



జ్యోతి వెలిగించి స్పోర్ట్స్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు

గచ్చిబౌలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో శేరిలింగంపల్లి మండలం బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ, మండల విద్యాధికారి వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటల్లోనూ ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తాయన్నారు. గురువుల శిక్షణలో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి సేవలందించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

సమస్యల రహిత కాలనీలే లక్ష్యం

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీ నుంచి భీమునికుంట చెరువు ఔట్‌లెట్ బ్లాక్ అయిందని కాలనీ వాసులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. తక్షణమే పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, ఇరిగేషన్ అధికారి నరేందర్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అడిషనల్ డీజీఎం శివ, సూపర్‌వైజర్ నరేంద్ర, కాలనీవాసులు పాల్గొన్నారు.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలి

● రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, అనుభవిస్తూ బాధ్యతలను పాటిస్తూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు సూచించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నేరేడ్‌మెట్ కమిషనరేట్‌లో 'సంవిధాన్ దివస్'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ సుధీర్‌బాబు రాజ్యాంగ ప్రవేశిక చదివి వినిపించడంతో పాటు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శనం చేస్తుందని, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీసీపీ జి.నరసింహారెడ్డి, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ శివకుమార్‌తో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లను వెంటనే మారుస్తాం

● కార్పొరేటర్ నర్సింహ యాదవ్

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బస్తీల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ స్థానికులకు హామీనిచ్చారు. ఓల్డుబోయినపల్లిలోని దుబాయ్‌గేట్ వైష్ణవి మాత ఎదురుగా ఉన్న బస్తీల్లో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయని స్థానికులు కార్పొరేటర్ సమాచారం అందించారు. స్పందించిన ఆయన బుధవారం కాలనీలో పర్యటించారు. అనంతరం విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను తొలగించాలని అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం ఓల్డుబోయినపల్లిలోని ప్రసన్న బాలాంజనేయ దేవస్థానంలో జరిగిన శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, దామోదర్ వర్మ, పవన్‌స్వామి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ గీత, ఆలయ ధర్మకర్త నారాయణరావు, జీవీఎస్ రావు, రామారావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. 2009 నవంబరు 29న కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్వీకారం చుట్టారని గుర్తు చేశారు. దీక్షా దివస్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



భెల్ టౌన్‌షిప్‌లో పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన సుబ్రహ్మణ్యస్వామి



లక్ష్మీగణపతి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



ఆశానగర్‌లో సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

భెల్‌కాలనీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినం సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో వేడుకలు కనుల పండువగా జరిగాయి. మూడు రోజులుగా జరుగుతున్న మహోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రధాన ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ ఫల పంచామృతాభిషేకం, అష్టనాగ సుబ్రహ్మణ్య సహస్రనామార్చన, రుద్రాభిషేకం తదితర విశేష పూజలు జరిగాయి. సాయంత్రం దేవాలయ మహామండపంలో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం మహాకాలభైరవాష్టమి సందర్భంగా కాలభైరవస్వామి ఆలయంలో విశేష పూజలు జరుగుతాయని అర్చకులు తెలిపారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని వివేకానందనగర్‌లోని అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అభిషేకాలు, అర్చనలు చేశారు.

శిల్పా ఎన్‌క్లేవ్‌లో..

చందానగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం కావడి ఉత్సవం నిర్వహించగా ఆలయ ఫౌండర్ చర్మన్ యు.వి.రమణమూర్తి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అయ్యప్పస్వామి ఆలయంలో..

కేఎస్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఆశానగర్‌లో..

హైదర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆశానగర్‌లోని రామలింగేశ్వరస్వామి సహిత అభయాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, నరసింహులు, సూరిబాబు, లక్ష్మణ్, రాజుగౌడ్, మాణిశ్వరరావు, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో అధికారుల వైఫల్యం

- రోడ్డు దాటుతూ ప్రాణాలు కోల్పోతున్న పాదచారులు
- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం
- ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : చింతల్ ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. వారంలో రెండు, మూడు ప్రమాదాలు జరుగుతున్నా.. సంబంధిత అధికారులు నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ ఐడీపీఎల్ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తా వరకు గల చింతల్ ప్రధాన రహదారికి ఇరువైపులా 20 కాలనీల వరకూ ఉండగా, సుమారు 2 లక్షల జనాభా ఉంటుంది. నర్సాపూర్ ప్రధాన రహదారి కావడం, జీడిమెట్ల, ఖాజీపల్లి పారిశ్రామికవాడల్లోని పరిశ్రమల్లో పని చేసే కార్మికులతో పాటు నగర శివారు కావడంతో నగరంలోని పలు ప్రైవేట్ సంస్థలకు చెందిన ఉద్యోగులు కూడా అధికంగా నివసిస్తుంటారు. అయితే ఎక్కువగా ఆర్టీసీ బస్సులతో పాటు పరిశ్రమలకు చెందిన బస్సుల్లోనే ప్రయాణిస్తుంటారు.

- చింతల్‌లోని మాణిక్యనగర్, పద్మానగర్, కాకతీయనగర్, శ్రీనివాసనగర్, గణేస్‌నగర్, కల్పనా సొసైటీ తదితర ప్రాంతాలకు చెందిన వారు జీడిమెట్ల, ఖాజీపల్లి, గండిమైసమ్మ తదితర ప్రాంతాలకు చెందిన కంపెనీల్లో పని చేసేందుకు గణేశ్‌నగర్, మాంగళ్య షాపింగ్‌మాల్, చింతల్ బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుంటారు.
- భగత్‌సింగ్‌నగర్, చంద్రానగర్, సాయినగర్, దుర్గయ్యనగర్ తదితర ప్రాంతాల ప్రజలు నగరంలో పని చేసేందుకు వెళ్లేందుకు పైన పేర్కొన్న ప్రాంతాల్లోనే రోడ్డు దాటుతుంటారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం తో సిగ్నళ్లు, జీబ్రా క్రాసింగ్‌ల వద్ద రోడ్డు దాటుతుంటారు. సిగ్నళ్లు ఉన్నప్పటికీ వాహనదారులు వేగంగా దూసుకొచ్చి రోడ్డు దాటుతున్న వారిని ఢీకొంటున్నారు.


పాదచారులు రోడ్డు దాటుతుండగా ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు


లెమన్ రిడ్జి టవర్స్ వద్ద వాహనాల మధ్య నుంచి రోడ్డు దాటుతున్న పాదచారులు


ఈనెల 24న చింతల్‌లో రోడ్డు దాటుతుండగా డీసీఎం వ్యాన్ ఢీకొని చనిపోయిన వ్యక్తి మృతదేహం (ఫైల్)

- కొన్ని నెలల క్రితం చింతల్ బస్టాండ్ సమీపంలో రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా.. ఈనెల 24వ తేదీన కుమార్తెను చూసేందుకు వచ్చిన దంపతులను వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భర్త అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రగాయాలకు గురైన భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ పోలీసులు ఆ దిశగా ప్రయత్నించడం లేదు. దీంతో ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.
- సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి పాదచారులు, ప్రయాణికులు రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అప్పటి వరకు రోడ్డు క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

ఐడీపీఎల్ నుంచి గండిమైసమ్మ వరకు చాలా ప్రాంతాల్లో సిగ్నళ్ల ఏర్పాటు కృషి చేస్తున్నాం. ఐడీపీఎల్ నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వరకు ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీకి ప్రతిపానదలు పంపించాం. అదే విధంగా అవసరమైన ప్రాంతంలో ట్రాఫిక్ మార్షల్స్ నియమించే విషయమై చర్చిస్తున్నాం త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

ట్రాఫిక్ సీఐ నర్సింహారావు


పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి బహుమతులు అందజేస్తున్న వివేకానందచారి తదితరులు

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కుత్బుల్లాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు పాఠశాలల్లో ఆమ్ ఆద్మీపార్టీ డివిజన్ ఇన్‌చార్జి వివేకానందచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని విలువలు, సూత్రాలు ప్రతిబింబించే విధంగా ఇంటర్ స్కూల్ స్పీచ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాముగౌడ్, లియాఖత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


జగ్జీవన్‌రామ్, అంబేద్కర్‌విగ్రహాల ముందు నినాదాలు చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

షాపూర్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సూరారంలోని బాబూజగ్జీవన్‌రామ్ అంబేద్కర్ భవన్‌లో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యం ఇచ్చిన అమూల్యమైన వారసత్వమన్నారు. రాజ్యాంగ కేవలం పరిపాలన నియమాల పుస్తకం కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులనే కాదు, బాధ్యతలను గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అమర్ బాబు, జేమ్స్, నర్సింహులు, రవి, ఆనంద్ పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న మహ్మద్ రఫీ తదితరులు

డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి

కుత్బుల్లాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్‌లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకుడు మహ్మద్ రఫీ అన్నారు. చింతల్ డివిజన్‌లోని రంగానగర్ ప్రధాన రహదారిలో వర్షం నీరు నిల్వ ఉండకుండా నిర్మిస్తున్న క్యాచ్‌పిట్ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ అశోక్, బండారు వరప్రసాద్, హన్మంతరావు, రాములు, కృష్ణారావు, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సుభాష్‌నగర్ డివిజన్‌లోని జనప్రియ అపార్టుమెంట్‌లో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ -(జీడిమెట్ల,ఆంధ్రజ్యోతి)

చిన్నారిపై అత్యాచారం కేసులో ప్రభుత్వ ఉద్యోగికి 25 ఏళ్ల జైలు

బర్కత్‌పుర, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): చిన్నారిపై అత్యాచారం కేసులో ప్రభుత్వ ఉద్యోగికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. కాచిగూడ పీఎస్ సీఐ జ్యోత్స్న తెలిపిన వివరాల ప్రకారం.. భర్త చనిపోవడంతో బాధిత చిన్నారి తల్లి కాచిగూడలోని ఆమె బంధువు మహేందర్ కౌర్ ఇంట్లో ఉంటూ బయట పని చేస్తుండేది. 2024 మేలో చిన్న వివాదం కారణంగా ఆమె అద్దె ఇంట్లోకి మారింది. రెండేళ్ల కుమార్తెను బంధువుల ఇంట్లో వదిలి పనికి వెళ్లేది. ఒకరోజు బాలికకు రక్తస్రావం కావడంతో అనుమానం వచ్చిన తల్లి ఆస్పత్రికి తీసుకెళ్లగా, పరీక్షించిన వైద్యులు లైంగిక దాడి జరిగిందని తెలిపారు. బంధువుల ఇంట్లో వదిలి వెళ్లినప్పుడే ఈ ఘటన జరిగిందని పాప తల్లి కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఇంటి యజమాని.. ప్రభుత్వ ఉద్యోగి సర్దార్ త్రిలోక్‌సింగ్ (50) ఈ దారుణానికి ఒడిగట్టినట్లు గుర్తించి అతడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఈ కేసు తుది తీర్పువెలువడింది. నాంపల్లి 12వ అదనపు సెషన్స్ జడ్జి నిందితుడు త్రిలోక్‌సింగ్‌కు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10 వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో ఆరు నెలలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన కానిస్టేబుల్ శ్రీనివాస్, సూరజ్‌లను ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బాలస్వామి అభినందించారు.


చింతల్ ప్రధాన రహదారిలో ఉన్న గుంతలో నిలిచిన నీరు

ప్రధాన రోడ్డులో ప్రమాదకరంగా గుంత

కుత్బుల్లాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ ప్రధాన రహదారిలో గణేష్‌నగర్‌లోని ఐశ్వర్య బార్ ఎదురుగా గల ప్రధాన రహదారిపై తాగునీరు లీకవుతూ రోడ్డు శిథిలమై గుంతలా మారింది. గుంతలో నీరు నిలుస్తుండడంతో వేగంగా వచ్చే వాహనదారులు గుంతను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెప్పారు. సంబంధిత విభాగం అధికారులు స్పందించి తాగునీటి పైప్‌లైన్‌తో పాటు గుంతకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నేటి తరానికి దీక్షా దివస్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గండిమైసమ్మలోని తెలంగాణ భవన్‌లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివస్ విజయవంతంపై జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షత జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రావు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దీక్షా దివస్ కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరుగుతున్న వివక్ష తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన నవంబరు 29వ తేదీని దీక్షా దివస్‌గా జరుపుకుంటున్నట్టు తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ కార్యక్రమం గురించి నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియ జేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దీక్షా దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.


దీక్షా దివస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్నఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు


రోడ్డు విస్తరణ పనులపై చర్చిస్తున్న అధికారులు

కొంపల్లి - బహదూర్‌పల్లి రోడ్డు విస్తరణ పనుల్లో కదలిక

- నిలిచిపోయిన పనులను పరిశీలించిన అధికారులు
- పునః ప్రారంభించాలని నిర్ణయం!

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పేట్‌బషీరాబాద్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మంత్రి ఆదేశాలు ఇచ్చినా ముందుకు సాగని రోడ్డు విస్తరణ అని ఈ నెల 25న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కొంపల్లి నుంచి బహదూర్‌పల్లి వరకు ఉన్న రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ కావడంతో పాటు ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఈ రోడ్డు ను 100 ఫీట్ల రోడ్డుగా విస్తరించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. పనులు ప్రారంభమైనప్పటికీ ఇక్కడ రోడ్డు ఆనుకొని అటవీ ప్రాంతం ఉండటంతో అటవీ అధికారుల అనుమతులు లేక పనులను నిలిపేశారు. అయితే, ఇటీవల వారి నుంచి కూడా గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. అయినప్పటికీ అధికారులు పనులను తిరిగి ప్రారంభించలేదు. ఇదే విషయంపై ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించడంతో స్పందించిన హెచ్ఎండీఏ, ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు బుధవారం కొంపల్లి నుంచి బహదూర్‌పల్లి చౌరస్తా వరకు ఉన్న రోడ్డును, గతంలో విస్తరణ పనులు చేపట్టి వదిలేసిన ప్రాంతాలను పరిశీలించారు. పనులను తిరిగి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. రోడ్డుకు ఆనుకొని ఉన్న ఆక్రమణలు, రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాలను, అటవీ ప్రాంతంలో రోడ్డుకు 100 ఫీట్ల దూరంలో ఉన్న చెట్లను తొలగించడంపై ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, హెచ్ఎండీఏ ఎస్సీ అప్పారావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ తిరుపతి, హెచ్ఎండీఏ, డీఈఈ గోపాల్, ట్రాఫిక్ సీఐ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నా రు. కాగా, ఈ మార్గంలో నిత్యం జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం అధికారులు త్వరగా రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరారు.


పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, అయ్యప్పస్వామి భక్తులు

వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

కుత్బుల్లాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ రింగురోడ్డులో అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజ మహోత్సవం అరుణ్‌గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పాడిన పాటలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాన్ని భక్తులతో పాటు ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సత్యనారాయణ యాదవ్, రమణారెడ్డి, రాజు యాదవ్ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులందజేస్తున్న కిషోర్‌రెడ్డి

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దుండిగల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పేదలు నివసించే ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి అన్నారు. సూరారం డివిజన్‌లోని న్యూ శివాలయనగర్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీఎంఆర్ ఆస్పత్రి వైద్య బృందం నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో తమ ఫౌండేషన్ ద్వారా చిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి మందులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పరిశ శ్రీశైలంయాదవ్, నర్సింహారెడ్డి,సాధూయాదవ్, జగన్, మనీష్, సందీప్‌రెడ్డి, నరేష్, మహేష్, స్థానికులు పాల్గొన్నారు.

స్తంభానికి అల్లుకున్న చెట్టు తీగలు.. పొంచి ఉన్న విద్యుత్ ముప్పు

పేట్‌బషీరాబాద్,నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభానికి, వైర్లకు చెట్లకొమ్మలు, తీగలు అల్లుకుపోయాయి. దీంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని వసంతవిహార్ కాలనీ పార్కు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభానికి, తీగలకు చెట్లకొమ్మలు, తీగల అల్లుకుపోయి అప్పుడప్పుడు మంటలు వస్తున్నాయని స్థానికులు చె ప్తున్నారు. సమస్య నివారణకు అధికారులు ఎలాం టి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. వారంలో మూడు రోజులు బస్తీబాట నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులకు ఈ సమస్య కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అల్లుకుపోయిన చెట్టుకొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


స్తంభానికి అల్లుకుపోయిన చెట్టు తీగలు, కొమ్మలు

అసంపూర్తి పనులతో అవస్థలు

- డ్రైనేజీ పైప్‌లైన్ పనులు మధ్యలో ఆపేసిన కాంట్రాక్టర్
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న అపర్ణ ఫామ్‌గ్రో వాసులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులను అసంపూర్తిగా వదిలేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘంలోని అపర్ణ ఫామ్‌గ్రోలో ఇటీవల రూ. 20 లక్షలతో మురుగు నీటి పైప్‌లైన్ పనులను చేశారు. ఆ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కొంతమేర పనులు పూర్తి చేసి వదిలేయడంతో ఆ రహదారి మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. పని పూర్తయిన చోట మ్యాన్‌హోల్‌కు సమానంగా మట్టిని పూడ్చకపోవడం, సుందర్ అకాడమికి వెళ్లే దారిలో పనులు చేయకపోవడంతో భారీ వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.


సగం చేసి వదిలేసిన పైప్‌లైన్ పనులు


మాట్లాడుతున్న మేడ్చల్ డీఈఓ విజయకుమారి

విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలి

- మేడ్చల్ డీఈఓ విజయకుమారి

కూకట్‌పల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహ పూర్వకంగా మెలగాలని మేడ్చల్ మల్కాజిగిరి డీఈవో విజయకుమారి సూచించారు. బుధవారం కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల మేడ్చల్ జిల్లాకు ఎన్నికైన 27మంది పూర్వ ప్రాథమిక పాఠశాల శిక్షకుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి డీఈవో హాజరై పలు సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులకు అవసరమైన బోధన, క్రీడా సామగ్రి అందజేస్తామన్నారు. అనంతరం ఏఎమ్‌వో రవీందర్‌రాజు మాట్లాడుతూ, ఐదు రోజుల శిక్షణలో బాల్య విద్య, సూత్రాలు, క్రియాత్మక బోధన, ఆటలు, పాటల ఆధారంగా సరళమైన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.